Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 8 ]** **AMARAVATI, WEDNESDAY, 23rd MARCH, 2022.**

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 23rd March, 2022.

## L. A. Bill No. 8 of 2022

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH OFFICIAL LANGUAGES ACT, 1966.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Third Year of the Republic of India as follows:-

1. (1) This Act may be called the Andhra Pradesh Official Languages (Amendment) Act, 2022. Short title and Commencement.

(2) It shall come into force on such date as the State Government may, by notification, in the Andhra Pradesh Gazette appoint.

2. In the Andhra Pradesh Official Languages Act, 1966, in section 2, for the proviso, the following proviso shall be substituted namely: - Amendment of Section 2. Act No.9 of 1966

"Provided that the Urdu Language shall be the Second Official Language in all Districts of Andhra Pradesh."

## STATEMENT OF OBJECTS AND REASONS

According to section 2 of the Andhra Pradesh Official Languages Act, 1966 (Act No, 9 of 1966) enforced with effect from the 26th January, 1967, Telugu Is the Official Language of the State of Andhra Pradesh.

Under section 7 of the Act, the State Government may from time to time direct the use of Telugu or any other language or languages, in addition to the Telugu language in the interest of persons speaking such languages, in such areas and for such official purposes of the State and for such period as may be specified.

In order to adopt a liberal approach in respect of Urdu speaking minority, the united State of Andhra Pradesh amended the Andhra Pradesh Official Languages Act, 1966 from time to time to declaring the Urdu Language as Second Official Language in certain Districts. In the year 2007, the Government amended the said Act, vide Act No. 17 of 2007, declaring" Urdu as second Official Language in the following Districts:

"Adilabad, Ananthapuram, Chittoor, Cuddapah, Guntur, Hyderabad, Kurnool, Karimnagar, Mahaboobnagar, Medak, Nellore, Nalgonda, Nizamabad, Ranga Reddy and Warangal."

As per the statistics provided by Director of Economics & Statistics, the total population of Urdu as Mother Tongue in A.P. is 32,45,162, The percentage of Urdu population is 19% in YSR Kadapa, 15.55% in Guntur, 13.16% in Chittoor, 12.91% in Anantapuramu, 11.55% in Kurnool, 8.42% in Krishna, 5.65% in Prakasam, 7.84% in Nellore and remaining districts have below 2% Urdu population.

In order to provide more facilities to the Urdu speaking population, it has been proposed to extend the facility to use Urdu for official purposes in the State of Andhra Pradesh as requested by the Urdu speaking people.

The Government is therefore decided to declare Urdu language as the Second Official Language in ail the districts of Andhra Pradesh by suitably amending the Andhra Pradesh Official Languages Act, 1966.

This Biil seeks to give effect to the above decision.

**MUTTAMSETTI SRINIVASA RAO,**
*MINISTER FOR TOURISM,*
*CULTURE AND YOUTH ADVANCEMENT.*

**MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION**

Clause 1 (2) of the Bill authorize the Government to Issue notifications in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such notifications issued, which are intended to cover matters mostly of procedural in capture are to be laid on the Table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**MUTTAMSETTI SRINIVASA RAO,**
*MINISTER FOR TOURISM,*
*CULTURE AND YOUTH ADVANCEMENT.*

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2022, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**MUTTAMSETTI SRINIVASA RAO,**
*MINISTER FOR TOURISM,*
*CULTURE AND YOUTH ADVANCEMENT.*

**K. RAJA KUMAR,**
Secretary to State Legislature (I/c).

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2022, మార్చి నెల, 23వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2022లోని 8వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ అధికార భాషల చట్టము, 1966ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ అధికార భాషల (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా ఆంధ్రప్రదేశ్ గెజెటులో నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ అధికార భాషల చట్టము, 1966లోని 2వ పరిచ్ఛేదములోగల వినాయింపుకు బదులుగా ఈ క్రింది వినాయింపును ఉంచవలెను, అదేదనగా:- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1966లోని 9వ చట్టము.

"అయితే, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలో ఉర్దూ భాష రెండవ అధికార భాషగా ఉండవలెను."

## ఉద్దేశాలు – కారణాలు

1967, జనవరి 26 నుండి అమలుకాబడిన ఆంధ్రప్రదేశ్ అధికార భాషల చట్టము, 1966 (1966లోని 9వ చట్టము)లోని 2వ పరిచ్ఛేదము ప్రకారము, తెలుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషగా ఉన్నది.

సదరు చట్టములోని 7వ పరిచ్ఛేదము క్రింద, రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రములోని అట్టి ప్రాంతాలలో అట్టి అధికార ప్రయోజనములకై, అట్టి భాషలను మాట్లాడు వ్యక్తుల హితం కోరి మరియు అట్టి నిర్దిష్టపరచబడునట్టి కాలావధి మేరకు తెలుగు భాషకు అదనంగా తెలుగు లేక ఏదేని ఇతర భాష లేక ఏవేని భాషలను ఉపయోగించుటకు ఆయా సమయములలో ఆదేశించవచ్చును.

ఉర్దూ మాట్లాడే మైనారిటీల విషయంలో ఒక ఉదారమైన మార్గాన్ని అనుసరించడానికి గాను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము, కొన్ని జిల్లాలలో రెండవ అధికార భాషగా ఉర్దూను ప్రకటించుటకు ఆయా సమయాలలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషల చట్టము, 1966ను సవరించింది. 2007వ సంవత్సరములో ప్రభుత్వము, ఈ క్రింది జిల్లాలలో రెండవ అధికార భాషగా "ఉర్దూను" ప్రకటిస్తూ 2007లోని 17వ చట్టము ద్వారా సదరు చట్టాన్ని సవరించింది.

"ఆదిలాబాదు, అనంతపురము, చిత్తూరు, కడప, గుంటూరు, హైదరాబాదు, కర్నూలు, కరీంనగర్, మహబూబ్‌నగర్, మెదక్, నెల్లూరు, నల్గొండ, నిజామాబాదు, రంగారెడ్డి మరియు వరంగల్లు."

అర్థ మరియు గణాంక శాఖ డైరెక్టరు అందించిన గణాంకాల ప్రకారము ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూ మాతృభాషగా గల మొత్తము జనాభా సంఖ్య 32,45,162. ఉర్దూ మాట్లాడే జనాభా శాతం వైఎస్ఆర్ కడపలో 19 శాతం, గుంటూరులో 15.55 శాతం, చిత్తూరులో 13.16 శాతం, అనంతపురములో 12.91 శాతం, కర్నూలులో 11.55 శాతం, కృష్ణాలో 8.42 శాతం, ప్రకాశంలో 5.65 శాతం, నెల్లూరులో 7.84 శాతంగా ఉంది మరియు మిగిలిన జిల్లాలలో 2 శాతం కంటె తక్కువ ఉర్దూ మాట్లాడే జనాభా ఉన్నది.

ఉర్దూ మాట్లాడుతున్న జనాభాకు మరిన్ని సదుపాయాలను కల్పించడానికిగాను, ఉర్దూ మాట్లాడు ప్రజలు కోరినట్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అధికారిక ప్రయోజనాల కోసం ఉర్దూను ఉపయోగించడానికి గల సదుపాయాన్ని విస్తరింపచేయాలని ప్రతిపాదించడమైనది.

అందుచేత ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ అధికార భాషల చట్టము, 1966ను తగిన విధంగా సవరించుట ద్వారా ఆంధ్రప్రదేశ్ జిల్లాలన్నింటిలో రెండవ అధికార భాషగా ఉర్దూను ప్రకటించాలని నిర్ణయించింది.

ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

ముత్తంశెట్టి శ్రీనివాసరావు,
యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక
మరియు క్రీడల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1 (2) వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

ముత్తంశెట్టి శ్రీనివాసరావు,
యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక
మరియు క్రీడల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ అధికార భాషల (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన మీదట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ముత్తంశెట్టి శ్రీనివాసరావు,
యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక
మరియు క్రీడల శాఖ మంత్రి.

కె. రాజ కుమార్,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.